ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 17.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ఉపాధి హామీ పథకం పేరును VB G RAM G గా మార్చడాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్ధించారు.

**2.** భారతదేశం పటిష్టమైన గ్రీన్ ఎకానమీ వైపు అడుగులు వేయడం పర్యావరణ స్థిరత్వానికి, సుస్థిర వృద్ధికి అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

**3.** 2013-14 ఆర్థిక సంవత్సరంలో 21 వేల 933 కోట్ల రూపాయలుగా ఉన్న బడ్జెట్, 2025-26 నాటికి 1 లక్ష 27 వేల 290 కోట్ల రూపాయలకు పెంచినట్లు కేంద్ర మంత్రి భాగీరథ్ చౌదరి లోకసభలో తెలిపారు.

**4.** ఇరాన్ జాతీయ భద్రతా మండలి అధినేత అలీ లారిజానీ నిన్న రాత్రి జరిగిన వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**REV RS-RURAL DEVELOPMENT DISCUSSION**

రాజ్యసభలో గ్రామీణాభివృద్ధి శాఖ పనితీరుపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక ప్రసంగం చేశారు. ఉపాధి హామీ పథకం పేరును VB G RAM G గా మార్చడాన్ని ఆయన సమర్థించారు. యూపీఏ పాలన కంటే ఎన్డీఏ హయాంలోనే ఈ పథకం అత్యంత సమర్థవంతంగా అమలువుతోందని మంత్రి వివరించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఈ పథకం కోసం 2 లక్షల 12 వేల 409 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా.. నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏకంగా 8 లక్షల 58 వేల 346 కోట్ల రూపాయలను వెచ్చించిందని వెల్లడించారు. పథకం పేరు మార్పుపై ప్రతిపక్షాలు అనవసరంగా రాజకీయం చేస్తున్నాయని చౌహాన్ మండిపడ్డారు. గతంలో 'జవహర్ రోజ్‌గార్ యోజన'ను 'నరేగా' గా మార్చారని, ఆ తర్వాత 'మహాత్మా గాంధీ' పేరును చేర్చారని ఆయన గుర్తు చేశారు.

**NSD**

**JITENDRA- FUTURE SUMMIT**

భారతదేశం పటిష్టమైన 'గ్రీన్ ఎకానమీ' వైపు అడుగులు వేయడం పర్యావరణ స్థిరత్వానికి, సుస్థిర వృద్ధికి అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఫ్యూచర్ సమ్మిట్లో ప్రసంగిస్తూ మంత్రి... దేశం హరిత మౌలిక సదుపాయాల వైపు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని, ఇది పూర్తిగా ఇంధన ఆధారిత ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, సుస్థిర పట్టణ ప్రణాళిక, స్మార్ట్ వనరుల నిర్వహణలో వస్తున్న సరికొత్త సాంకేతికతలు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. కేవలం సంప్రదాయ తయారీ రంగంపైనే ఆధారపడకుండా.. పునరుత్పత్తి, సుస్థిర ప్రక్రియల వైపు ప్రపంచం మళ్లుతోందని ఆయన అన్నారు.

**NSD**

**BHARAT TRIBES FEST**

రేపటి నుండి దేశ రాజధాని ఢిల్లీలో 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్ 2026' ప్రారంభం కానుంది. గిరిజన తెగల

సాంస్కృతిక వారసత్వాన్ని, వారి నైపుణ్యాలను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని సుందర్ నర్సరీలో గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరుగుతుంది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం రేపు దీనిని అధికారికంగా ప్రారంభిస్తారు. ఈ నెల 18 నుండి 30వ తేదీ వరకు 13 రోజుల పాటు ఈ ఉత్సవం కొనసాగుతుంది. ఈ ఫెస్ట్ లో దేశ వ్యాప్తంగా ఉన్న 78 వన్ ధన్ వికాస్ కేంద్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 200కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. గిరిజన సంస్కృతిని ఇష్టపడే వారికి ఇది ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది.

**NSD**

**KERALAM-EC-TRANSFER**

కేరళలో ఎన్నికలు జరుగుతున్న నేపధ్యంలో భారత ఎన్నికల సంఘం పాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఐదుగురు సీనియర్ అధికారులను బదిలీ చేస్తూ, వారి స్థానంలో కొత్త అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. నియమితులైన కొత్త అధికారులు రేపు ఉదయం లోపు తమ బాధ్యతలను స్వీకరించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

**NSD**

## LS-AGRICULTURE

గత దశాబ్ద కాలంలో వ్యవసాయ శాఖకు కేటాయించే బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో కేవలం 21 వేల 933 కోట్ల రూపాయలుగా ఉన్న బడ్జెట్ కేటాయింపులను, 2025-26 నాటికి 1 లక్ష 27 వేల 290 కోట్ల రూపాయలకు పెంచినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భాగీరథ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, దిగుబడిని మెరుగుపరచడం, వారికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయాన్ని యువతకు ఒక లాభదాయకమైన వృత్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

ఈ కేంద్రాల ద్వారా రైతులకు అత్యాధునిక సాగు పద్ధతులు, సాంకేతికతపై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.

**NSD**

**ISRAEL-LARIJANI KILLED**

ఇరాన్ జాతీయ భద్రతా మండలి అధినేత అలీ లారిజానీ నిన్న రాత్రి జరిగిన వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలీ లారిజానీ ఇరాన్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన నేత మాత్రమే కాకుండా, దివంగత సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితుడు, సలహాదారు కూడా. అలీ లారిజానీ 2008 నుండి 2020 వరకు సుదీర్ఘ కాలం పాటు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్‌గా పని చేశారు. 2025 ఆగస్టులో భద్రతా మండలి సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ మరణ వార్తపై ఇరాన్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువం అధికారిక ప్రకటన చేయలేదు.

**NSD**

**REV. INTER MINISTERIAL BRIEFING**

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించింది. నౌకాయాన మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా - గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ నావికులు, నౌకలన్నీ సురక్షితంగా ఉన్నాయని ప్రకటించారు. గత 24 గంటల్లోనే 161 మంది భారతీయ నావికులు - గల్ఫ్ నుండి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారని చెప్పారు. అలాగే, 'నందా దేవి' అనే రెండో ఎల్‌పీజీ వాహక నౌక ఈ ఉదయం కాండ్లా ఓడరేవుకు చేరుకుందని, ప్రస్తుతం గ్యాస్ అన్‌లోడింగ్ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు.

**BYTE RAJESH KUMAR SINHA**

పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య ఎల్‌పీజీ వినియోగదారులు పైప్డ్ నేచురల్ గ్యాస్ వైపు మొగ్గు చూపేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు.

**BYTE-SUJATA SHARMA**

విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ బ్రస్సెల్స్ పర్యటనలో యూరోపియన్ యూనియన్ దేశాల మంత్రులతో పశ్చిమ ఆసియా పరిస్థితులు, ఇంధన భద్రతపై చర్చించారని తెలిపారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఈ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని భారత్ ఆకాంక్షిస్తోందని వివరించారు.

**BYTE-RANDHIR JAISWAL**

చమురు నౌక - **సేఫ్ సీ విష్ణు** లో ఉన్న 15 మంది భారతీయ సిబ్బందిని వెనక్కి తీసుకురావడానికి భారత మిషన్ బృందం నిరంతరం శ్రమిస్తోందని గల్ఫ్ వ్యవహారాల అదనపు కార్యదర్శి అసీమ్ మహాజన్ తెలిపారు. ప్రస్తుతం వారు బస్రాలోని ఒక హోటల్‌లో సురక్షితంగా ఉన్నారని, దురదృష్టవశాత్తు ఆ ఘటనలో మరణించిన భారతీయ పౌరుడి మృతదేహాన్ని తరలించేందుకు ఇరాక్ అధికారులతో సమన్వయం చేస్తున్నామని వెల్లడించారు.

**BYTE-ASEEM MAHAJAN**

**NSD**

## REV RS-RURAL DEVELOPMENT DISCUSSION

Minister for Rural Development Shivraj Singh Chouhan has defended the renaming of Mahatma Gandhi National Rural Employment Guarantee Act MGNREGA to Viksit Bharat-Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) VB G RAM G. Replying to a discussion on the working of Ministry of Rural Development in the Rajya Sabha today, Mr Chouhan highlighted that under NDA rule, the scheme is being implemented much better than the UPA rule. He said, UPA Government had spent two lakh 12 thousand 409 crore rupees for the scheme from 2006-07 to 2014 but Narendra Modi led NDA Government has eight lakh 58 thousand 346 crore for it. Mr Chouhan said that the opposition is playing politics over the renaming of the Rural Employment Act.

## S/B - SHIVRAJ SINGH CHOUHAN

He said, Jawahar Rozgar Yojana was going on than it was changed to NREGA and the name Mahatma Gandhi was added later. The Minister said that over 600 government schemes were named after the former Prime Ministers Jawaharlal Nehru, Indira Gandhi and Rajiv Gandhi and one family was promoted.

**<><><> SUPARNA/ ANUPAM/ ANAND/ 1621**

**JITENDRA- FUTURE SUMMIT**

Science And Technology Minister Dr. Jitendra Singh has emphasized that building a strong green economy is essential for ensuring long-term environmental stability and sustainable growth. Addressing the 10th Sustainable Business Future Summit today in New Delhi, Dr Singh highlighted that country’s transition towards green infrastructure must be seamless and driven by energy-based innovations. He noted that emerging technologies in clean energy, sustainable urban planning and smart resource management are playing a crucial role in transforming the nation’s infrastructure while reducing the carbon footprint. He noted that the world is witnessing a major paradigm shift in its economic structure, moving beyond conventional manufacturing towards regenerative, recycling, and sustainable processes. The Minister said that India must align itself with global strategies, priorities, and benchmarks to remain competitive and relevant.

**(BYTE- DR JITENDRA SINGH IN GNR MAIL)**

**LS-AGRICULTURE**

The Government has enhanced the Budget allocation of the Department of Agriculture and Farmers Welfare from 21 thousand 933 crore during 2013-14 to 1 lakh 27 thousand 290 crore during 2025-26. This was stated by the Minister of State for Agriculture and Farmers Welfare Bhagirath Choudhary in a written reply to a question in Lok Sabha today. He said that the government has launched various schemes for the welfare of farmers by increasing production, remunerative returns and income support. He said that 18 thousand 825 clusters have been formed covering 9 lakh hectares and registration of 19 lakh farmers so far. The Minister added that urea is provided to the farmers at a statutorily notified Maximum Retail Price irrespective of the cost of production. The Government has also taken various initiatives to promote farming as a viable career option for youth. The Indian Council of Agricultural Research (ICAR) has set up 731 Krishi Vigyan Kendras (KVKs) in the rural districts of the country.

**<><><> AKSHIT/ 1640**

**SANJIO::RZ EP-I 17/03/2026**

**KERALAM-EC-TRANSFER**

In Keralam, the Election Commission of India has transferred five

senior officials and appointed new officers to their posts. The newly appointed officers have been directed to assume charge before tomorrow morning. According to the Commission’s order, DIG-level officers Narayan and Thomson Jose have been posted as the new Police Commissioners of Kozhikode and Thrissur respectively. Inbasekhar will take charge as the new District Collector of Alappuzha. S. Vandana has been appointed as the Revenue Divisional Officer of Taliparamba, while Sachin Krishna will serve as the District Registrar General in Kannur. It has also been directed that the officials who have been transferred out should not be assigned any election related duties.

**<><><> SMITHY M PALLURUTHY/ THIRUVANANTHAPURAM/ MAIL/ 1748**

**SANJIO EP-I 17.03.2026**

**BHARAT TRIBES FEST**

Bharat Tribes Fest 2026 will commence in the national capital from tomorrow, showcasing the cultural heritage and entrepreneurship of tribal communities. The fest is being organised by Tribal Cooperative Marketing Development Federation of India at Sunder Nursery and will be inaugurated by the Union Tribal Affairs Minister Jual Oram. The fest will be held from 18th to 30th of this month. Bharat Tribes Fest 2026 will feature over 200 stalls representing 78 Van Dhan Vikas Kendras and more than 300 tribal artisans from across the country.

**<><>SAKLEN/ISHANI/1718**

**SANJIO EP-I 17.03.2026**

**REV. INTER MINISTERIAL BRIEFING**

Special Secretary at the Ministry of Ports, Shipping and Waterways Rajesh Kumar Sinha informed that all the Indian sailors and ships are safe in the Gulf region. Mr Sinha informed this while addressing the Inter Ministerial Briefing on Recent Developments in West Asia in New Delhi. He noted that 161 Indian sailors have been repatriated and brought back to India after signing off in the Gulf region in the last 24 hours. Mr Sinha also noted that the second LPG carrier, Nanda Devi, reached Kandla port, early this morning and now cargo is being discharged from both the LPG carriers.

**(BYTE RAJESH KUMAR SINHA)**

Addresing the briefing, Joint Secretary at the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma today said that petrol and diesel are available in sufficient quantity throughout the country. She said that, the Government is

making efforts to encourage commercial LPG consumers to shift to Piped Natural Gas. Joint Secretary also said that the Government has written to all State Governments and Union Territories, requesting that pending permissions for pipeline laying be granted deemed approval, and that new applications be approved within 24 hours. **(BYTE-SUJATA SHARMA)**

External Affairs Minister Dr S Jaishankar discussed global challenges, with a particular focus on the situation in West Asia and its impact on energy security, with foreign ministers of various European Union countries during his recent visit to Brussels. Spokesperson of Ministry of External Affairs, Randhir Jaiswal informed about this in the briefing. He further informed that the ministes also underlined the need for dialogue and diplomacy to be drafted to bring an early end to this conflict.

**BYTE-RANDHIR JAISWAL**

Additional Secretary Gulf at the Ministry of External Affairs, Aseem Mahajan informed that the mission team of India is on the ground to assist for the early return of the 15 Indian crew members of the oil tanker Safesea Vishnu. He shared that the crew members are currently residing in a hotel in Basra. Mr Mahajan added that they are also coordinating with the concerned Iraqi authorities for the early repatriation of the mortal remains of the Indian national who lost his life in the incident.

**BYTE-ASEEM MAHAJAN**

**SAKLEN/VISHNU/1653**

**SANJIO EP-II 17-03-2026**

**ISRAEL-LARIJANI KILLED**

Israel’s Defence Minister, Israel Katz, has claimed that Iran’s security chief Ali Larijani has been killed in an airstrike last night. However, there has been no comment from Iran yet. Ali Larijani is the influential secretary of Iran’s Supreme National Security Council (SNSC). He was appointed in August 2025 as secretary of the SNSC as the representative of Iran’s late Supreme Leader, Ayatollah Ali Khamenei, to the council. He has also been described as an adviser to the late supreme leader. He also served as speaker of Iran's parliament for 12 years, from 2008 to 2020. Israel’s military also claimed that it had killed Basij paramilitary force commander Gholamreza

Soleimani in a strike in central Tehran. According to reports, since 2019, Soleimani headed the Basij forces, making him a key figure in Iran's internal security apparatus. The Basij force with an estimated 4,50,000 personnel, is part of Iran's armed forces and has been involved in internal security operations.

**<><><>GAURAV/NET/1542**